# సంగ్రహణాత్మక మదింపు - 2016 - 2017
# ప్రథమ భాష - తెలుగు
# మూల్యాంకనా సూత్రాలు

**తరగతి : 8**

---

సాధారణ సూచనలు

1) అసిస్టెంట్ ఎగ్జామినర్స్, తప్పులను అండర్‌లైన్ చేసి చూపవలెను.

2) కరెక్ట్ ఆన్సర్‌ను (3) తోను, కానిచో (7)తోను చూపవలెను.

3) తప్పునకు 1/8 చొ॥న ఒక్కొక్క ఆన్సర్‌కు 1/2 మార్కు కంటే ఎక్కువ తగ్గించరాదు.

4) ఒకే విధమైన తప్పులను ఒక తప్పుగానే లెక్కలోకి తీసుకొనవలెను.

5) అసంగతము, అప్రస్తుతము, అధికము (Extra) అయిన ఆన్సర్ దగ్గర ఆయా పదములను వ్రాయవలెను.

6) అధికముగా (Extra) వ్రాసిన ఆన్సర్స్‌ను కూడా పరిశీలించి, మార్కులను వేసి, ఎక్కువగా మార్కులను పొందిన వానిని కౌంటింగ్ లోనికి తీసుకొని, మిగిలిన వాటికి "అధికము" (Extra) అని వ్రాయవలెను.

7) కరెక్ట్ కాని ఆన్సర్స్‌ను కొట్టివేసి మార్జిన్‌లో '0' (సున్న) లేదా (Zero) అని వ్రాయవలెను.

8) 1/4, 3/4 వంటి మార్కుల నీయరాదు.

9) 1/4, 3/4 వంటి మార్కుల నీయరాదు.

10) పాయింట్స్‌ను బట్టి తగురీతిగా మార్కుల నీయవలెను.

11) పేజీవారీ, ప్రశ్నవారీ మార్కులను ఫస్ట్ పేజీపై వ్రాసి, సమానతను పరిశీలించి, రౌండ్ ఫిగర్ చేసి అక్షరములలో (In words) వ్రాయవలెను.

---

**I. అవగాహన - ప్రతిస్పందన (24 మార్కులు)**

1) ఈ గంగానది బ్రహ్మపుత్రయను నీ కృష్ణమ్మకావేరియున్
ఈ గోదావరి సింధు నర్మదలు నా యీ దేశ సౌభాగ్య ధా
న్యాగారాలను పట్టుగొమ్మల నఖడంబైన నీ ధారుణీ
భాగ్యమ్మొ సకల ప్రపంచమునకున్ స్వామిత్వముం బొనెడిన్.

భావం : గంగ, బ్రహ్మపుత్ర, కావేరి, గోదావరి, సింధు, నర్మదా నదులు ఈ దేశ సౌభాగ్యానికి పట్టుకొమ్మల్లాంటివి. అఖండమైన సౌభాగ్యం, సంపదలున్న ఈ దేశం ప్రపంచానికే ఆధిపత్యం వహిస్తుంది.

(లేదా)

భాషలు గావు మర్త్యులకు భూరి మయాంగద తారహారముల్
భూషిత కేశపాశ మృదుపుష్ప సుగంధ జలాభిషేకముల్

భూషలుగావు పూరుషుని భూషితుజేయు బవిత్రవాణి, వా
గ్భూషణమే సుభాషణము, భూషణముల్ నశింయించుచున్నియున్.

భావం : బంగారు హారాలు ధరించడం, సిగలో పూలు పెట్టుకోవడం, సుగంధ ద్రవ్యాలు వాడటం, పన్నీటితో స్నానం చేయడం లాంటివి మానవుడికి నిజమైన అలంకారాలు కావు. సంస్కారవంతమైన మాటే నిజమైన అలంకారం. మిగిలిన అలంకారాలు నశించిపోయేవే!

2) అందరి సుఖంలో నా సుఖం ఉంది. వారి కోసమే నా జీవితం అనే త్యాగభావన భారతీయ కుటుంబానికి ప్రాతిపదికగా ఉంది.

3) విశ్వసనీయత, సమగ్రత, ఏకతలో భారతీయ కుటుంబ వ్యవస్థకు ఆధార స్తంభాలు.

4) కుటుంబ వ్యవస్థ బాగుంటే సమాజమూ బాగుంఉటంది.

5) భారతీయ కుటుంబానికి ప్రాతిపదిక ఏది.

(ఇటువంటి ప్రశ్న ఏది తయారు చేసినా మార్కు ఇవ్వాలి).

6) పూర్వులు అన్నాన్ని పరబ్రహ్మ స్వరూపంగా భావించారు.

7) ఆకలి బాధ తెలిసినప్పుడు అన్నం విలువ తెలుస్తుంది.

8) అన్నం వృధాగా పడేసే ముందు అన్నం దొరకని వారి గురించి ఆలోచించాలి.

9) 'అన్నం పరబ్రహ్మ స్వరూపం' అంటే ఏమిటి?

(ఇటువంటి ప్రశ్న ఏది రాసినా మార్కు ఇవ్వాలి).

10) సమైక్య సంఘర్షణలో ఉన్నది సంఘం చేసిన సంతకం.

11) సాటి మనిషి పట్ల దయ చూపించే వాడినే దైవం ఇష్టపడతాడు - అనే సందేశం ఇస్తున్నాడు.

12) ప్రతిమలో అంటే దేవతా విగ్రహాలు.

13) ఎవరికి వారే గీపెడితే ఏమౌతుంది.

(ఇటువంటి ప్రశ్న ఏది రాసినా మార్కు ఇవ్వాలి).

14) అవని అంటే భూమి.

15) జీవకోటి బతకాలంటే మొక్కలు మానులవ్వాలి.

16) చెట్లను రక్షించడం వల్ల మన బతుకలను మనం కాపాడుకోవచ్చు.

17) ఊత మౌదామా! అంటే అర్థం ఏమిటి?

(ఇటువంటి ప్రశ్న ఏది రాసినా మార్కు ఇవ్వాలి).

18) హరిశ్చంద్రుడి పాఠం రాసింది గౌరన. 15వ శతాబ్దిలోని ఈ కవి ద్విపద ప్రక్రియకు జీవం పోశాడు. హరిశ్చంద్రోపాఖ్యానం, నవనాథ చరిత్ర రచనలో. సరస సాహిత్య విచక్షణుడు, ఇతని బిరుదు. వీరి కవిత్వంలో అచ్చ తెలుగు పలుకుబళ్లు ఎక్కువ.

19) ఇతర ప్రాంతాలకు వెళ్లినపుడు అక్కడి భాష కొంతైనా తెలిసి ఉంటే మంచిది. అక్కడి ప్రజలతో మమేకం కావడానికి, వారి ఆచార వ్యవహారాలు, సంస్కృతీ సంప్రదాయాలు ఆకళింపు చేసుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. అప్పుడు శంకర్‌లా ఇబ్బంది పడకుండా ఉంటాం.

20) గరుత్మంతుడి లాంటి కొడుకులు ఉన్న తల్లిదండ్రులు అదృష్టవంతులు. అటువంటి కొడుకులు తల్లిదండ్రులకు కష్టం రాకుండా చూసుకుంటారు. కష్టాల్లో ఉంటే వాటి నుండి గట్టెక్కిస్తారు. కొడుకులు సమర్థులైతే ఆ తల్లిదండ్రులు సంతోషంగా, నిశ్చింతగా జీవితాన్ని గడుపుతారు. తమకే కాక లోకానికి కూడా తమ సంతానం ఉపయోగపడితే ఆ తల్లిదండ్రుల సంతోషానికి అంతు ఉండదు. గరుత్మంతుడు కద్రువ సంతానం దగ్గరకు వెళ్లి "మీకిష్టమైనదేదో చెప్పండి. దేవతల నైనా జయించి తెస్తాను" అన్నాడు. ఆయన అన్ని రకాల సమర్థుడు కాబట్టే ఈ మాట అనగలిగాడు. అనడమే కాదు ఆచరించి చూపించాడు. కాబట్టి గరుత్మంతుడిలాంటి కొడుకులున్న తల్లిదండ్రులు మంచి సంతానాన్ని కన్నామని గర్వపడతారు.

(లేదా)

అన్నదాతగా పేరు పొందిన రైతు పడే కష్టం చెప్పతరం కాదు. విత్తనాలు నాటడానికి ముందు పొలాన్ని శుభ్రం చేయాలి. చక్కగా దున్ని బాగుచేయాలి. ఒక పద్ధతిలో విత్తనాలు లేదా మొక్కలు నాటాలి. అవసరాన్ని బట్టి దీనికోసం రోజంతా బురదలోనే ఉండాల్సి వస్తుంది. ఆ సమయంలో కాళ్లకు ముళ్లు గుచ్చుకున్నా లెక్కచేయడు రైతు. ఆ తర్వాత పంటని ఎంతో జాగ్రత్తగా కాపాడుకుంటాడు. అతివృష్టి, అనావృష్టి, తెగుల్లు, ఇలాంటి ఎన్నో ఉపద్రవాల నుంచి పంటను కాపాడతాడు రైతు. ఎండ, వాన, చలి మొ॥ వాటిని లెక్క చేయకుండా రెక్కలు ముక్కలు చేసుకొని పంట పండిస్తాడు రైతు. కాబట్టి రైతు పడే కష్టం సామాన్యమైనది కాదు. అందుకే కర్షక వీరుల ఘర్మ జలానికి (చమటకు) ఖరీదు లేదన్నాడు మహాకవి శ్రీశ్రీ.

(లేదా)

21) నేను ఇటీవల మహానంది అనే పుణ్యస్థలాన్ని చూశాను. ఇది కర్నూలు జిఆల్లాలో నంద్యాలకు 15 కి.మీ. దూరంలో ఉంది. ఇక్కడి దేవుడు మహానందీశ్వరుడు. అమ్మవారు కామేశ్వరీ దేవి. ఇది 7వ శతాబ్దం నాటి ఆలయం అని చెప్పారు.

ఇక్కడి శివలింగంపై ఆవుగిట్ట గుర్తు ఉంటుంది. స్వచ్ఛమైన నీళ్లలో ఉన్న కోనేరు ఇక్కడి ప్రత్యేకత. పైగా కోనేటిలో నీరు ఎప్పుడూ ఒకే స్థాయిలో ప్రవహించడం కూడా ప్రత్యేకత. లోపల ఒక కోనేరు బయట రెండు కోనేరులు ఉన్నాయి. వీటిని రుద్ర, బ్రహ్మ, విష్ణు గుండాలు అంటారు. చుట్టు ప్రక్కల

అరటి తోటలతో కొండల మధ్య ఎంతో అందంగా ఉంది మహానంది.

(లేదా)

వర్షం రాబోయే ముందు ప్రకృతిలో వచ్చే మార్పులు నా కెంతో ఆనందాన్నిస్తారు.

ఆకాశం నిండా మేఘాలు నల్లగా కమ్ముకొని ఉంటాయి.

చెట్లు గాలికి అటూ ఇటూ ఊగుతగూ ఉంటాయి.

గాలి చల్లగా వీస్తూ ఉంటుంది.

బయటకు వెళ్లి ఆడుకోవాలనిపిస్తుంది.

ఇంతలో వర్షం రానే వస్తుంది. టపటపా చినుకులు  పడి క్షణంలో దారులు నీళ్లతో నిండిపోతాయి. ఒక్కోసారి వడగళ్లు కూడా పడతాయి. ఆ వర్షంలో పడవలు, కత్తిపడవలు చేసి ఆడుకోవడం నాకు సరదా! కానీ జలుబు చేస్తుందని మా అమ్మ అరుస్తుంటుంది. వర్షం పడేటప్పుడు రేకల మీద ధారగా పడే కాననీరు, గుడిసెల చూరు నుండీ పడే నీటి చుక్కలు చూస్తూ నేను ఎంత సేపైనా గడపగలను.

22) నండూరు సుబ్బారావుగారు రాసిన హద్దులు హద్దులు నాటకం చివరి వరకూ నవ్వు తెప్పిస్తూనే ఉంటుంది. ప్రతిపాత్ర ప్రతిదానికీ హద్దుండాలి అని చెప్పడం నవ్వు తెప్పిస్తుంది. అల్లుణ్ని డాక్టరు దగ్గరకు తీసుకొని పోవడం, డాక్టర్ రంపంతో ఆపరేషన్ చేస్తాడని అల్లుడు భయపడటం ఎంతో నవ్వు తెప్పించింది. డాక్టర్ రంపంతో కోసినట్లు నటిస్తూ పొట్టలో నుంచి బొబ్బట్లు, గారెలు, చంచాలు తీసి చూపించినప్పుడు నేను నవ్వు ఆపుకోలేకపోయాను. మరిది వచ్చి పొట్టలో నుండి తీసిన వాటిలో పెన్ను ఉందేమో చూడమన్నప్పుడు కూడా నాకు నవ్వు వచ్చింది.

(లేదా)

డా॥ సంజీవదేవ్‌గారు ప్రకృతి ప్రేమికులు, చిత్రకారుడు, కవి, విమర్శకుడు.

ప్రకృతిని గురువుగా, దైవంగా, మిత్రుడిగా భావించుమని ఆయన చెప్పారు.

అలా చేయగలిగితే అన్ని సమస్యలకు ప్రకృతినుండే పరిష్కారం దొరుకుతుందని ఆయన మానవాళికి సందేశం ఇచ్చారు. ప్రకృతిని ప్రేమిస్తే ప్రశాంత జీవనం సాధ్యమౌతుందని ఆయన అన్నారు. సొంత ఊరిని మించిన స్వర్గమేదీ ఉండదని, సాటి మనిషిని సంతోష పెట్టడం కన్నా మించిన సౌఖ్యం ఏదీ ఉండదని ఆయన ఎప్పుడూ చెబుతుండేవారు. మనం ఆనందంగా జీవించడంతో పాటు ఇతరులను కూడా ఆనందంగా జీవించేలా చూడటమే సర్వమతాల సారం అని సంజీదేవ్‌గారు చెప్పారు.

23) పెళ్లి చేసుకోవడానికి పెళ్లి కొడుకు బహుమతిని వస్తు రూపంలో గానీ, ధనరూపంలో గానీ ఇవ్వాలని పెళ్లి కూతురు తరపు వారికి షరతు పెట్టడాన్ని వరకట్నం అని చెప్పవచ్చు.

కొత్తగా జీవితాన్ని ప్రారంభించే నవ దంపతులకు సహాయంగా ఉంటుందని ఉద్దేశంతో వికృత రూపం దాల్చింది.

శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నా వరకట్నం లాంటి దురాచారాలను అరికట్టలేకపోవడం సిగ్గుచేటు.

దేశవ్యాప్తంగా ఉన్న ఈ సమస్యను నిర్మూలించడానికి ఎన్నో చట్టాలు రూపొందాయి. కానీ వాటిలో లొసుగులను ఆసరాగా తీసుకొని ఈ దురాచారం నేటికీ కొనసాగుతూనే ఉంది.

దీన్ని రూపుమాపాలంటే సమాజం మొత్తం చైతన్యవంతం కావాలి. మహిళలను డబ్బు తీసుకొని వచ్చే యంత్రంలాగా చూడకూడదు.

(లేదా)

పాలకొల్లు
26-8-2016

ప్రియమైన రమకు

సెలవుల తర్వాత నేను మా ఇంటికి వచ్చి దాదాపు 2 నెలలు గడుస్తున్నా మీ ఇంట్లో గడిపిన మధుర స్మృతులు నాకు గుర్తుకొస్తూనే ఉన్నాయి.

ముందు మీ ఇంటికి రావడానికి కొంత సందేహించాను. కానీ మీ ఇంట్లో వారి ఆదరణ మా ఇంటిని కూడా మరిపింప చేసింది. పొద్దున్నే అందరం కలిసి మీ అమ్మ పెట్టే చద్దన్నం ముద్దలు తినడం నాకు ఒక మధుర జ్ఞాపకంగా మిగిలిపోయింది. అలాగే మీ నాన్నగారి దయవల్ల నేను 25 శ్లోకాలు నేర్చుకోగలిగానంటే నాకీ నమ్మకం కుదరడం లేదు. ఇక ఆటల సంగతి చెప్పనే అక్కరలేదు. మీ ఊళ్లో మన స్నేహితులు ఇచ్చిన చిరు కానుకలు చూసినా, మీ అమ్మ నాన్నలు కొని పెట్టిన బట్టలు తొడుక్కున్నా మీ ఊళ్లో ఉన్నట్లే అనిపిస్తోంది. మరచిపోలేని మధుర జ్ఞాపకాలను మిగిల్చిన మీ అందరికీ కతజ్ఞతలు. ఉంటాను.

ఇట్లు
నీ స్నేహితురాలు
ఉమ

చిరునామా :

......................

..................

## పార్టు - బి

24) డి

25) బి

26) సి

27) ఎ

28) బి

29) డి

30) సి

31) సి

32) డి

33) బి

34) సి

35) ఎ

36) ఎ

37) బి

38) డి

39) బి

40) సి

41) బి

42) ప్రతి మనిషి జీవితంలో ప్రశంసలు - విమర్శలు రెండూ ఉంటాయి.

43) సమైక్యత ఆనందాన్ని - అనైక్యత విచారాన్ని మిగులుస్తాయి.